# గుంతలోపడి చిన్నారులు మృతి



భానుమూర్తి, నిహాన్స్

నారాయణపేట, సెప్టెంబర్ 4 : నారాయణపేట జిల్లా గుండుమాల్ మండలం బలభద్రాయపల్లిలో బుధవారం విషాదం చోటుచేసుకున్నది. ఇంటి ముందు ఆడుకుంటూ వెళ్లిన ఇద్దరు చిన్నారులు నల్లా గుంతలో పడి మృతి చెందారు. స్థానికుల కథనం మేరకు.. బలభద్రాయపల్లి గ్రామానికి చెందిన పుల్లని నర్సింహులు, కవిత దంపతులకు భానుమూర్తి (4), నిహాన్స్ (3) కుమారులు. తండ్రి వ్యవసాయం చేస్తుండగా.. తల్లి అదే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా పనిచేస్తున్నది. బుధవారం కవిత మధ్యాహ్న భోజనం తర్వాత స్కూల్‌లో పనులు ముగించుకొని ఇంటికి వచ్చి నిద్రపోయింది. ఆమె ఇద్దరు కుమారులు ఆడుకుంటూ వెళ్లి ఇంటి ముందు ఉన్న నల్లా గుంతలో పడి ఊపిరాడక మృతి చెందారు. చాలా సమయం తర్వాత గమనించిన స్థానికులు హుటాహుటిన కోస్గి ప్రభుత్వ దవాఖానకు తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో గ్రామంలో విషాదచాయలు అలముకోగా.. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

# రెండు బైక్‌లు ఢీ ఒకరికి తీవ్ర గాయాలు

మాగనూర్, సెప్టెంబర్ 4 : మండలంలోని వడ్వాట్‌కు చెందిన వెంకటప్ప మక్తల్‌కు బైక్‌పై వెళ్తుండగా, అదే గ్రామానికి చెందిన గుంటగారి అనీల్ మక్తల్ నుంచి వడ్వాట్‌కు బైక్‌పై వస్తున్నాడు. వడ్వాట్ సమీపంలోని శివాలయం వద్ద రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వెంటకప్పకు తీవ్రగాయాలు కాగా, చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. స్వల్పగాయాలైన అనీల్‌ను చికిత్స నిమిత్తం మక్తల్ దవాఖానకు తరలించారు.

# వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 4 : వర్షాలు తగ్గినప్పటికీ రానున్న నాలుగైదు రోజుల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే ఆస్కారం ఉందని, అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రత్యేకాధికారులతో సమావేశం, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పాతబడిన ఇండ్లు పడిపోయే ఆస్కారం ఉందన్నారు. జిల్లా స్థాయి అధికారులు, పీహెచ్‌సీలు, పీహెచ్‌సీల వైద్యులు అందుబాటులో ఉండి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, పాల్గొన్నారు.

# ఫిజికల్ ఫిట్‌నెస్ కలిగి ఉండాలి



శిక్షణలో మాట్లాడుతున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్


నారాయణపేట, సెప్టెంబర్ 4 : పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్(పీఎస్‌వో)లు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అన్నారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో పీఎస్‌వోల మూడురోజులశిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పీఎస్‌వోలు ప్రజల రక్షణార్థం అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ రియాజ్ హుల్‌హక్, నర్సింహ, ఆర్‌ఎస్‌ఐ శివశంకర్ పాల్గొన్నారు.

**డయల్ 100 సేవలు కీలకం..**

శాంతి భద్రతల పరిరక్షణలో డయల్ 100 సేవలు కీలకమని ఎస్పీ అన్నారు. బుధవారం బ్లూ కోర్ట్స్, పెట్రోకార్స్ పోలీసులతో వీసీ ద్వారా మాట్లాడారు. డయల్ 100 ద్వారా వచ్చిన కాల్స్‌కు సిబ్బంది వీలైనంత త్వరగా స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుంటే నేరం యొక్క తీవ్రతను వీలైనంత తగ్గించవచ్చన్నారు.

# ఆధునిక జీవనంలో ఫిజియోథెరపీది ప్రముఖ పాత్ర

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, సెప్టెంబరు 4 : ఆధునిక జీవన విధానంలో ఫిజియోథెరఫీ ప్రముఖ పాత్ర పోషించనుందని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి పద్మ అన్నారు. బుధవారం వరల్డ్ ఫిజియోథెరపీ డే సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ కూడలిలో ఫిజియోథెరపిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మారథాన్ చేపట్టారు. కార్యక్రమాల్లో డిప్యూటీ డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్ ఐఎంఏ అధ్యక్షుడు రామ్మోహన్, డీఐవో పద్మజ, విజయ్‌కాంత్, నర్సింహులు, వివేకానంద, ఖలీల్ పాల్గొన్నారు.


విమల్ 70 - బాలానగర్ 7.40,11.20,2.50,6.40,10.20
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond

సంధ్య 70 ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15PM
రాజధాని - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.30,6.15,9.30PM
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.30,6.30
తారకరామ - కాచిగూడ 10.45,2.30,6.00,9.30
వైజయంతి - నాచారం 10.45,2.00,5.45,9.00
సాయిరంగ - మియాపూర్ 10.45,5.45
హిందీ వెర్షన్
ముక్తారామకృష్ణ 35 ఎ/సి - అబిడ్స్ 11.16,2.31,6.01,9.16
సాయిరాజ 70 ఎ/సి - ముషీరాబాద్ 11.00,2.30,6.00,9.30
MYTHRI MOVIE DISTRIBUTORS LLP




సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND 11.00,2.30,6.00,9.30

వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.00,2.30,6.00,9.30
తారకరామ - కాచిగూడ 11.00,2.15,6.00,9.15
శుక్రవారం నుండి ఆరాధన ఎ/సి - తార్నాక




సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00 ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND




సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
మరియు మీ అభిమాన థియేటర్లలో
MYTHRI MOVIE DISTRIBUTORS LLP




సప్తగిరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి, లక్ష్మీకళామందిర్ ఎ/సి - అల్వాల్, భుజంగ ఎ/సి - జీడిమెట్ల, లక్ష్మీకళ - మూసాపేట్
వెంకటరమణపద్మావతి - కాచిగూడ, మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్, ఆరాధన ఎ/సి - తార్నాక, శ్రీలక్ష్మి - శంషాబాద్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP